ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

సిటీబ్యూరో, మార్చి 20 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సిబ్బందికి సూచించారు. ఎన్నికల నేపథ్యంలో సిటీ పోలీస్ అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చట్టాల అమలుకు సంబంధించిన వివిధ అంశాలపై న్యాయ సలహాదారు రాములు వివరించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన నియామకాలు, పీపుల్స్ యాక్ట్, క్రిమినల్ ప్రొసిజర్ కోడ్, ఇండియన్ పీనల్ కోడ్, ఎస్సీ/ఎస్టీ ప్రివెన్షన్ అట్రాసిటీ చట్టం, ఆయుధాల చట్టం, ఎక్సైజ్ చట్టం, హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం, నివారణ పబ్లిక్ ప్లేసెస్ చట్టం, మోటర్ వాహనాల చట్టం, మతపరమైన సంస్థల వద్ద నిబంధనలు పాటించకుండా దుర్వినియోగం చేయడం వంటి చట్టాలు, తదితర అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. పోలింగ్ తేదీ వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను న్యాయ సలహాదారు రాములు వివరించారు. సీపీ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారు ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, స్టాటిక్ టీమ్, నిఘా బృందాలు తమ వంతు పాత్ర నిర్వహించాలని సూచించారు. తనిఖీలు, సమాచారంతో అక్రమ నగదు, మద్యం, డ్రగ్స్, ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే ఇతర వస్తువులు పట్టుకునే సమయంలో ఆదాయపన్ను శాఖతో సహా ఆయా ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ అక్రమ రవాణాను నియంత్రించాలన్నారు.

TELANGANA STATE CO-OPERATIVE APEX BANK LTD.
(State Govt. Partnered Scheduled Bank); # 4-1-441, Troop bazar, Hyderabad-500 001,
BRCC, Bkg. Department. Ph.: 040-24685557, Fax: 040-24685610; www.tscab.org

225th GOLD AUCTION NOTICE

Public auction of pledged gold ornaments pertaining to the Gold Loan defaulters under Normal and Commercial gold loans as per the list given below will be held at the Bank's Head Office premises situated at Troop Bazar, Hyderabad on **28.03.2024**. The EMD of Rs. 10,000/- will be collected in Cash on production of PAN & Residence Proof (Xerox) along with originals between **01.00 PM and 01.30 PM** and the auction will begin **at 01.30 PM.** Publication charges will be loaded for the loan A/Cs published today and closed on or after **21.03.2024.** The Bank has right to cancel / postpone the auction without any notice. **Further GST @ 3% will be charged on the bid amount as per the directions of Government of India.**

SECUNDERABAD BRANCH: (1) 787/ 19766 Mrs. P. Aruna, 1-37-1000/B, Annanagar Balamrai, Secunderabad. (2) 787/19778, Mr.V.Pentaiah, 8-3-280/1, second bazar, Secunderabad. **HIMAYATHNAGAR BRANCH:** (1) 787/21467, Mrs Palarla Renuka, BJR Nagar, Khairatabad, Hyd. (2) 787/21524, Mr Vallamalla Srikanth, DAE Colony, ECIL Post, Kapra, Hyd. (3) 787/21539, Mr Konewale Sanjay Singh, Sanjay Nagar, Jiyaguda, Hyd. **CHARMINAR BRANCH:** (1) 787/33433, Mrs Seema Sultana, Talakunta, Chandrayangutta, Hyd. **AMBERPET BRANCH:** (1) 787/11168, Mr Yaram Sridhar, F.No.101, MSR Deepthi Nivas, Bapu Nagar, Amberpet, Hyd. **YOUSUFGUDA BRANCH:** (1) 787/3735, Mr Sudhakar Khattri, H.No.8-3-228/2, Rahmath Nagar, SK Nagar, Hyd. **SAROOR NAGAR BRANCH:** (1) 787/4269, Mrs Juvvala Sudha, F.No.41, Krish Nagar Colony, Saroornagar, Hyd. (2) 787/4270, Mr Mohammed Naseeruddin, Naya Mohalla, Saroornagar, Hyd. (3) 787/4289, Mrs Anipindi Padma, H.No.3-6-299, SBH Colony, LB Nagar, Hyd. (4) 787/4349, Mr Pesaru Veera Reddy, Saroornagar Near Mandal Office, Hyd.

Sd/- Dy. GENERAL MANAGER, (BRCC)

కృత్రిమ పద్ధతిలో మామిడి పండ్లను మాగపెడుతున్న

గోదాంలపై దాడులు

కాల్షియం కార్బైడ్‌ను ఉపయోగించే వ్యాపారులపై కేసులు

ప్రజలకు హాని కలిగించే కెమికల్స్ వాడొద్దు

టాస్క్‌ఫోర్స్ డీసీపీ పెరుమాళ్

సిటీబ్యూరో, మార్చి 20 (నమస్తే తెలంగాణ): ప్రజల ఆరోగ్యానికి హానికరమైన కాల్షియం కార్బైడ్‌ను వినియోగిస్తూ.. కృత్రిమ పద్ధతిలో మామిడి పండ్లను మాగ బెడుతున్న గోదాములపై హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, జీహెచ్‌ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు కలిసి దాడులు చేశారు. ఈ దాడుల్లో ఆరు గోదాముల్లో నిబంధనలకు విరుద్ధంగా కృత్రిమ పద్ధతిలో మామిడి పండ్లను మాగబెడుతున్నట్లు బయటపడింది. దీంతో ఐదు వ్యాపార సంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మీ పెరుమాళ్ వెల్లడించారు. జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి బుధవారం సీసీఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మంగళ్‌హాట్‌లో జాలీ హనుమాన్ పండ్ల వ్యాపారి రామేశ్వర్, ఆసిఫ్‌నగర్‌లో న్యూ లిబర్టీ ఫ్రూట్ షాప్ యజమాని ఇర్ఫాన్ ఖాన్, లక్కీ ఫ్రూట్ షాప్ యజమాని మహ్మద్ హుస్సేన్, బహదూర్‌పురాలో జలాల్ మియా ఫ్రూట్ గోదాం యజమాని సయ్యద్ జహూర్, పండ్ల వ్యాపారులైన చార్మినార్‌కు చెందిన సయ్యద్ మస్తాన్, భవానీనగర్‌కు చెందిన సయ్యద్ అస్లం, మొఘల్‌పురాకు చెందిన సయ్యద్ సుదుల్లా ఇండ్లు, గోదాంలలో దాడులు చేసినట్లు తెలిపారు. వీరు నిబంధనలకు విరుద్ధంగా పండ్లను మాగ పెట్టేందుకు ఎథిలైన్, కాల్షియం కార్బైడ్, కాల్షియం ఎసిటిలైడ్ వంటి కెమికల్స్‌ను ఉపయోగిస్తున్నట్లు గుర్తించి, వారిపై స్థానిక పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు చేయించినట్లు వివరించారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎఫ్ఎస్ఎస్ఏఐ) నిబంధనలకు విరుద్ధంగా కెమికల్స్ వాడుతున్నట్లు గుర్తించామన్నారు. వేసవిలో మామిడి పండ్ల సీజన్ కావడంతో ప్రజల ఆరోగ్యానికి హానికరంగా మారే కెమికల్స్‌తో పండ్లను మాగ పెట్టవద్దని డీసీపీ సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా కెమికల్స్ వాడటం వల్ల ప్రజలకు చర్మ, ఊపిరితిత్తులు.. తదితర ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా కృత్రిమంగా పండ్లను మాగ పెట్టేందుకు ప్రయత్నిస్తే సెక్షన్ 59 ప్రకారం జైలు శిక్ష ఉంటుందన్నారు. కాల్షియం కార్బైడ్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించవద్దని జీహెచ్‌ఎంసీ ఫుడ్ కంట్రోల్ విభాగం డిప్యూటీ కమిషనర్ బాలాజీ వెల్లడించారు. ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా పండ్లను మాగ పెట్టడం, కల్తీ ఆహార పదార్థాలు విక్రయించినట్లు ప్రజల దృష్టికి వస్తే జీహెచ్‌ఎంసీ 040-21111111 కంట్రోల్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ అందె శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్లు బాలస్వామి, షేక్ జకీర్ హుస్సేన్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాచకొండ సీపీ తరుణ్‌జోషి

డ్రగ్స్‌పై ఉక్కుపాదం

ఎన్‌డీపీఎస్ యాక్ట్ కేసుల దర్యాప్తుపై ప్రత్యేక శిక్షణ

నిందితులకు పక్కాగా శిక్షలు పడాలి

రాచకొండ సీపీ తరుణ్‌జోషి

సిటీబ్యూరో, మార్చి 20 (నమస్తే తెలంగాణ): నిషేధిత డ్రగ్స్ వాడకం, రవాణాపై ఉక్కుపాదం మోపుతామని రాచకొండ సీపీ తరుణ్ జోషి తెలిపారు. నిషేధిత డ్రగ్స్ కేసుల దర్యాప్తులో నిందితులకు శిక్ష పడేలా, కేసుల దర్యాప్తు వేగంగా చేసేందుకు రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లోని సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. మత్తుపదార్థాల వాడకం.. సమాజానికి చీడ పురుగు వంటిదన్నారు. మత్తు పదార్థాల బారినపడిన యువత బంగారు భవిష్యత్ నాశనమవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఎన్‌డీపీఎస్ చట్టం - 1985 అమలు తీరు పట్ల దర్యాప్తు అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలతో దేశ ఆర్థిక వ్యవస్థ ప్రమాదంలో పడటంతో పాటు, ఈ ముఠాలు తీవ్రవాదానికి ఆర్థికంగా సహాయం చేస్తుండటంతో దేశ భద్రతకు సవాల్‌గా మారిందన్నారు. కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ రవాణా, వినియోగంపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీసీపీ(క్రైమ్) అరవింద్ బాబు, కస్టమ్స్ అండ్ ఎక్సైజ్ అప్పీలేడ్ ట్రిబ్యునల్ ప్రతినిధి రంగనాథం, ఏసీపీలు రమేశ్, నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిలకరాజు రాములు (ఫైల్)

బ్రెయిన్‌డెడ్.. అవయవాల దానం

మన్సూరాబాద్, మార్చి 20: బ్రెయిన్ డెడ్ అయిన ఓ వ్యక్తి తాను మరణిస్తూ.. మరో ముగ్గురికి ప్రాణం పోశారు. ఎల్బీనగర్‌కు చెందిన చిలకరాజు రాములు (55) కూలీ. ఈ నెల 15న మధ్యాహ్నం సమయంలో ఇంట్లో ఒక్కసారిగా కుప్పకూలి, అపస్మారక స్థితికి చేరుకున్నాడు. చికిత్స నిమిత్తం అతడిని వెంటనే ఎల్బీనగర్‌లోని కామినేని దవాఖానకు తరలించారు. నాలుగు రోజుల పాటు చికిత్స అందించినప్పటికీ ఎలాంటి ప్రయోజనం కనిపించలేదు. మంగళవారం మధ్యాహ్నం రాములు బ్రెయిన్ డెడ్‌కు గురైనట్టు వైద్యులు గుర్తించి, కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న జీవన్‌దాన్ సంస్థ ప్రతినిధులు రాములు కుటుంబ సభ్యులను సంప్రదించి, అవయవదానంపై అవగాహన కల్పించారు. బ్రెయిన్ డెడ్ అయిన అతడి అవయవాలను దానం చేసినట్లయితే.. కొందరికి జీవితాలను ప్రసాదించవచ్చునని జీవన్‌దాన్ సంస్థ ప్రతినిధులు సూచించారు. పుట్టెడు దుఖంలో ఉండి కూడా వారు అవయవదానం చేసేందుకు ముందుకొచ్చారు. జీవన్‌దాన్ ప్రతినిధులు రాములు నుంచి రెండు కిడ్నీలు, లివర్, రెండు కార్నియాలు తీసుకున్నారు.

గుంతలో పడిన ద్విచక్ర వాహనం

ఇద్దరు చిన్నారులు కూడా..

అంబర్‌పేట, మార్చి 20: అంబర్‌పేట మెయిన్ రోడ్డులో జరుగుతున్న ఫ్లైఓవర్ పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రాకపోకలకు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ గుంతలు తవ్వడంతో ద్విచక్రవాహనదారులు ఆ గుంతల్లో పడి గాయాలపాలవుతున్నారు. బుధవారం అంబర్‌పేట మెయిన్ రోడ్డులో ఓ ద్విచక్ర వాహనదారుడు తన హోండా యాక్టివాపై ఇద్దరు చిన్నారులను కూర్చోబెట్టుకొని ఎంసీహెచ్ గ్రౌండ్ వైపు వెళ్తూ.. స్థానిక ముక్రం హోటల్ దగ్గర తవ్విన గుంతలో ప్రమాదవశాత్తు పడిపోయాడు. వెనుక కూర్చున్న చిన్నారులు కూడా ఆ గుంతలో పడ్డారు. ఇది గమనించిన స్థానికులు వెంటనే అక్కడికి చేరుకొని.. ఆ గుంతలో నుంచి చిన్నారులను బయటకు తీశారు. బైక్ నడుపుతున్న వ్యక్తికి అదృష్టవశాత్తు ఏమీ జరుగలేదు. గుంతలు తవ్విన దగ్గర ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

క్రికెట్ బెట్టింగ్.. ముగ్గురి అరెస్ట్

సిటీబ్యూరో, మార్చి 20 (నమస్తే తెలంగాణ): క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముగ్గురిని సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. డీసీపీ రష్మీ పెరుమాళ్ కథనం ప్రకారం.. దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన ఉదయ్ సింహారెడ్డి, సంగారెడ్డికి చెందిన ఫహీముద్దీన్ హ్యాపీబెట్‌ప్లే.కామ్, హ్యాపీక్రికెట్.కామ్ బెట్టింగ్ వెబ్‌సైట్ల నుంచి యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లు అందిస్తుంటారు. భానుప్రసాద్ బెట్టింగ్ డబ్బులు వసూలు చేసేందుకు కలెక్షన్ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న లెజెండ్స్ క్రికెట్ మ్యాచ్‌కు సంబంధించి సుల్తాన్‌బజార్‌లోని స్వీకర్ హోటల్ పార్కింగ్ ఏరియాలో బెట్టింగ్ దందా నిర్వహిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడిచేసి ముగ్గురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 1.5 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు తదుపరి విచారణకు సుల్తాన్‌బజార్ పీఎస్‌కు అప్పగించారు.

రోడ్డుపై చెత్త వేసిన షాపులు సీజ్

ఎస్ఎఫ్ఏకు రూ.5వేల జరిమానా: జడ్సీ అభిలాష

కేపీహెచ్‌బీ కాలనీ సర్వీస్ రోడ్డులో జడ్సీ అభిలాష ఆకస్మిక తనిఖీ

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 20 : రోడ్డుపై నిర్లక్ష్యంగా చెత్తను వేసిన రెండు దుకాణాలను సీజ్ చేయడంతోపాటు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్న శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ (ఎస్ఎఫ్ఏ)కు రూ.5 వేల జరిమానా విధించినట్లు కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష తెలిపారు. బుధవారం కేపీహెచ్‌బీ కాలనీ మెట్రో స్టేషన్ సమీపంలోని సర్వీస్ రోడ్డులో జడ్సీ అభిలాష ఆకస్మిక తనిఖీలు చేశారు. ఆ రోడ్డులోని రెండు దుకాణాలకు చెందిన చెత్తను రోడ్డుపై వేయడంతో.. ఆ రెండు దుకాణాలను సీజ్ చేయాలని ఆదేశించారు. అలాగే, ఈ సర్వీస్ రోడ్డులో చెత్తను తొలగించడం, స్వచ్ఛ ఆటోలలో చెత్తను వేసేలా దుకాణాదారులకు అవగాహన కల్పించడంలో విఫలమైన ఎస్ఎఫ్ఏకు రూ.5 వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వందశాతం స్వచ్ఛతను సాధించేందుకు ప్రజలు, దుకాణాదారులు సహకరించాలని కోరారు. పారిశుధ్య కార్మికులు బాధ్యతగా పని చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డీసీ రమేశ్, ఎస్డబ్ల్యూఎం డీసీ మోహన్‌రెడ్డి, ఏఎంహెచ్‌వో సాల్మాన్ రాజ్, ఎస్ఎస్, ఈఎస్ తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా తనిఖీలు.. భారీగా నగదు సీజ్

సిటీబ్యూరో, మార్చి 20 (నమస్తే తెలంగాణ): ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా ఏర్పాటైన ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి మొత్తం రూ.47.18 లక్షల నగదు, రూ.17.49 లక్షల విలువైన ఇతర వస్తువులు, 104 లీటర్ల అక్రమ మద్యంను సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కమిషనర్ రోనాల్డ్‌రాస్ తెలిపారు. మంగళవారం ఉదయం 6 నుంచి బుధవారం ఆరు గంటల వరకు నిర్వహించిన తనిఖీల్లో ఒక్క రోజులో రూ.29.70 లక్షల నగదు, రూ.23,829 విలువైన ఇతర వస్తువులు, అక్రమ లిక్కర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు చెప్పారు. 15 మందిపై ప్రొహిబిషన్ చట్టం కింద కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. 19 ఎఫ్ఐఆర్‌లు కూడా నమోదు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు.

గూడ్స్ వాహనం ఢీకొని..

యువకుడి మృతి

మన్సూరాబాద్, మార్చి 20: గూడ్స్ వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్ చౌరస్తా సమీపంలోని నర్సింగ్ క్లాత్ షోరూమ్ వద్ద మంగళవారం అర్ధరాత్రి ఓ యువకుడు (30) రోడ్డు ప్రమాదానికి గురైనట్టు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు ప్రమాదస్థలానికి వెళ్లి చూడగా.. అప్పటికే అతడు మృతి చెందాడు. మోటారు సైకిల్‌పై వెళ్తున్న యువకుడిని వేగంగా దూసుకొచ్చిన గూడ్స్ వాహనం ఢీకొట్టినట్టు పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. సంబంధీకులు ఎవరైనా ఉంటే ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు సూచించారు.

బంగారం తాకట్టు పెడతామంటూ..

రూ.14.85 లక్షలతో పరార్

దంపతులపై మల్కాజిగిరి పీఎస్‌లో బాధితుల ఫిర్యాదు

మల్కాజిగిరి, మార్చి 20: బంగారం తాకట్టు పెడతామని నమ్మించి, ఓ ఫైనాన్స్ కంపెనీ బ్రాంచ్ మేనేజర్‌ను బురిడీ కొట్టించిన దంపతులు రూ.14,85,551 లు తీసుకొని ఉడాయించారు. మల్కాజిగిరి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం... ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లోని కేఎల్ఎం ఆక్సివా ఫైనాన్స్ కంపెనీ బ్రాంచ్‌కి ఈ నెల 16న ఉదయం దాసరి శ్యామ్‌కుమార్, దాసరి రజనీ భార్యాభర్తలుగా వచ్చారు. వారి ఆధార్ కార్డులను బ్రాంచ్ మేనేజర్ లావణ్యకు చూపించారు. మా వద్ద 382 గ్రాముల బంగారం ఉన్నది.. ఆ బంగారం తాకట్టు పెట్టుకుని అప్పు ఇవ్వాలని కోరారు. బ్రాంచ్ మేనేజర్ లావణ్య పూర్తి వివరాలు తెలుసుకోగా.. అప్పటికే ఆ 382 గ్రాముల బంగారం ఓరో ఫైనాన్స్ కంపెనీ (ఆన్‌లైన్)లో తాకట్టులో ఉన్నట్టు తేలింది. ఓరో ఫైనాన్స్ కంపెనీలో తాకట్టు (లోన్)లో ఉన్న బంగారాన్ని విడిపించేందుకు రూ.14,85,551 అవసరమని, అక్కడ డబ్బులు చెల్లించి.. బంగారం విడిపించుకుని వచ్చి ఇక్కడ తాకట్టు పెడతామని బ్రాంచ్ మేనేజర్ లావణ్యను నమ్మించారు. వారి మాటలు నమ్మిన లావణ్య డబ్బు ఇచ్చింది. ఈ డబ్బును తీసుకొని వెళ్లిన దంపతులు తిరిగి రాలేదు. తీసుకెళ్లిన డబ్బును కూడా తిరిగి ఇవ్వలేదు. ఈ ఘటనపై రీజనల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

TOURS & TRAVELS

★29/03 - రామేశ్వరం, అరుణాచలం 22 యా॥, 10 రో॥; ★29/04 - భువనేశ్వర్, గిరిజాదేవి శక్తి పీఠం, బైద్యనాథ్, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య 12 రో॥; ★03/05 - గోరఖ్‌పూర్, కాళీ, నేపాల్, ముక్తినాథ్ 13 రో॥ మరియు బద్రి, కేదార్, అష్టవినాయకులు, కర్ణాటక, మీకు కావలసిన యాత్రలకు సంప్ర॥ భాస్కరరావు, 9848486847. NT-319796

EDUCATION

★ఓపెన్ SSC, ఇంటర్, ఏప్రిల్ అక్టోబర్ / పరీక్షల్లో 100% పాస్ గ్యారంటీ. ఫైన్‌తో అడ్మిషన్స్ కలవు. 8019383310. NT-328104

MEANS OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

LEASE

★G+3 (8000 Sft.) Commercial Building for Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

PLOT FOR SALE

★హైదరాబాద్ @ రామోజీ ఫిల్మ్‌సిటీ ప్రక్కనే హైవే ఫేసింగ్‌కు & ఇళ్ల మధ్య HMDA వెంచర్‌లో వెంటనే ఇళ్లు కట్టుకునే ప్లాట్లు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. Ph: 9666607146. NT-2321

PLOT FOR SALE

★బీబీనగర్ to అనంతారం, కీసర & ECIL 100 ఫీట్ రోడ్‌కు LRSతో రెసిడెన్షియల్ ప్లాట్లు నియర్ AIMS & RRR గ॥ కే॥ 4,000/- మాత్రమే. స్పా॥రి॥: 9032677876. NT-320389

★5th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ల రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9666695886. NT-327973

★వరంగల్ హైవే కేవలం 6 లక్షలకే 121 చ॥గ॥లు & చిన్న కందుకూరు DTCP వెంచర్‌లో 8,999/- @ ఆలేరు మంతానపల్లి (V) & బోనగిరి HMDA 12,999/- Sq.yd. సంప్ర: 9652804848. NT-311969

HMDA PLOTS

★వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA Rs. 14,000/-, వంగపల్లిలో DTCP Resorts సౌకర్యంతో Rs. 11,000/-, జనగాంలో DTCP 6,000/-. స్పాట్ రిజిస్ట్రేషన్. 8464919899. NT-319744

యాదాద్రి To భద్రాచలం హైవే

★వరంగల్ హైవే భువనగిరి మండల్ HMDA లిమిట్స్‌లో గ॥కే॥ 4,499/- నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రా॥ Gold ప్రీ. ల॥ ఆఫర్: 7989909529. NT-320387

లాంచింగ్ ఆఫర్

★బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

FLAT FOR SALE

★4BHK ఫ్లాట్ సేల్: 3200 Sft., 10వ అంతస్తు, సేథి టవర్స్, సోమాజీగూడ నుండి హుస్సేన్ సాగర్ యొక్క అద్భుతమైన దృశ్యం. 9000668688ను సంప్రదించండి. NT-55270

★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

★Flat for Sale 3BHK West Facing, 1400 Sft. Luxury Flat, Very Prime Location, 5th Floor, Fully Furnished, 24 hrs. Water, Lift, Car Parking @ Karmanghat. Ph: 7989431204. NT-328303

★Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadiguda. 9848011755 / 9912211755. NT-319480

★Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

WANTED

jobs Apply Now!

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు రూ. 25,000/- సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-00230

★అర్జెంటుగా (తెలుగు) మాట్లాడే టె॥కాలర్; డే॥ఎంట్రీ; సె॥గార్డ్స్ M/F స్టాఫ్ కావలెను (No Targets), స్పాట్ జాయినింగ్ (All Areas). 6309433980 / 7396900132. NT-327972

★Sales and Marketing for Branded Refractory Products. Qualification: Ceramic Engineering. Experience: Min. 2 years. Location: Hyderabad. Contact: 8667441404 / 9790007121. Mail id: babu@sriappenterprises.com NT-311640

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319751

CHANGE OF NAME

★I, NAGABHOOMESWARI, D/o. R.Venkatesham, H.No. 2-56/8, Doolapally Village, Dundigal Gandimysamma (M), Medchal-Malkajgiri (D). Changed My New Name as AKHILA BOORGUBAVI all Record purpose. NT-96923

★I, MOHAMMED LAYEEQ, S/o. Gulam Mohammed, H.No. 11-3-384/2/90 and 91, Venkateswara Nagar, Chilkalguda, Secunderabad, Hyderabad, TS-500 061. Changed My Name MOHAMMED LAYEEQ BABA (Wrong) to MOHAMMED LAYEEQ (Correct) and My Father Name GULAM MOHAMMED MOHAMMED (Wrong) to GULAM MOHAMMED (Correct) for all Records purpose. NT-656

★I, SAVITHRI BAI MARATI, W/o. Rama Chandra Rao Marate, R/o. H.No. 6-3-1142, Flat No. 301, Nitya Sai Apartments, BS Maktha, Near Swapna Nursing Home, Begumpet, Hyderabad, TS-500 016 have Changed My Name to "SAVITRI BAI MARATE". Here after My Name is known as "SAVITRI BAI MARATE". NT-PB

★I, ABHIJIT HAJARE, S/o. Ramchander Hajare, R/o. 19-5-484/2/1, Housing Board Colony, Tadban, Bahadurpura, Hyd., TS-064. Change My Name as "ABHIJIT SINGH HAJARE". NT-PB

★I, BIRUDURAJULA S RAJU, S/o. Seetarama Raju Biruduraju, R/o. Flat No. 102, A Block, Concrete Cornet Apartment, HUDA Trade Center, Tara Nagar, Lingampally, R.R. Dist.-500 019, T.S. Changed My Name as BIRUDURAJU SRINIVASA RAJU (For all purposes). NT-311871

CHANGE OF NAME

★I, SYED MOHAMMED ASIF SHAH MOOS